APEPDCL
Eastern Power
Distribution Company of A.P. Ltd
ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ

Corporate Communication Wing
Seethammadhara,Visakhapatnam-13.
Ph No: 0891-2582110 Cell: 9440812384
Visit us at:www.apeasternpower.com
e-mail:dgm_cc@apeasternpower.com

పత్రికాప్రకటన

# ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరు వినియోగించుకోవాలి

ఐదు జిల్లాల విద్యుత్ శాఖ అధికారుల
రివ్యూలో సీఎండీ అహ్మద్ నదీమ్

వినియోగదారులకు సేవలు అందించడంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరు వినియోగించుకోవాలని ఆంధ్ర ప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణి సంస్థ (ఏపీఈపీడీసీఎల్) సీఎండీ అహ్మద్ నదీమ్ కోరారు. విశాఖపట్నంలోని కార్పొరేట్ కార్యాలయంలో ఐదు జిల్లాల విద్యుత్ శాఖ అధికారులతో మంగళవారం జరిగిన రివ్యూ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన వినియోగదారుల సౌకర్యార్థం ప్రారంభించిన ఆన్‌లైన్ స్పందన కార్యక్రమంపై రూపొందించిన మిని హోర్డింగులను విడుదల చేశారు. వినియోగదారులు తమ విలువైన సమయాన్ని ఆదాచేసుకోవడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ఎంతో దోహదపడుతుందని అన్నారు. విద్యుత్ శాఖకు చెందిన ఫిర్యాదులు ఉన్నవారు అధికారులచుట్టు తిరగనక్కరలేదని కేవలం సంస్థ వెబ్‌సైట్‌చూసి ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేస్తేచాలని అన్నారు. ఇప్పటివరకు 168 ఫిర్యాదులు ఆన్‌లైన్ స్పందన కార్యక్రమం ప్రారంభించిన తరువాత వచ్చాయని వాటిలో 157 సమస్యలను ఆన్‌లైన్ ద్వారా సంబందిత విభాగం అధికారులకు పంపించి పరిష్కరించడం జరిగిందని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా సమస్యలు కాలయాపనలేకుండా పరిష్కారం అవుతాయని అన్నారు. సంస్థ వినియోగదారుల బిల్లులు చెల్లింపుకోసం ఏర్పాటుచేసిన ఎనీ టైం పేమెంట్ మిషన్లను వినియోగించుకోవాలని కోరారు. త్వరలో ఐదుజిల్లాల పరిధిలోని మరో 9 మున్సిపాలీల్లో నెలవారీ బిల్లులు వసూలు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని అన్నారు. నెలవారీ బిల్లులు వల్ల వినియోగదారులకు సౌలభ్యంగా ఉ ంటుందని ఆయన అన్నారు.విజయనగరం జిల్లాలో విజయనగరం, సాలూరు, బొబ్బిలి,పార్వతీపురం పట్టణాల్లో నెలవారి బిల్లులు వసూలు ఆగస్టు నెల నుంచి ప్రారంభమౌతుందని ఆయన అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో శ్రీకాకుళం, టెక్కలి, కాశీబుగ్గ, పలాస, ఆమదాలవలస,ఇచ్చాపురం, తూర్పు గోదావరి జిల్లాలో అమలాపురం లో నెలవారి బిల్లుల చెల్లింపు విదానాన్నిప్రవేశ పెడుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు వి.సూర్యణారాయన, హెచ్.వై.దొర, వై.నారాయణ, పి.హరిప్రసాద్, వి.కిష్ట మూర్తి, సీజీఎంలు పాల్గొన్నారు.

To
All the Bureau Chiefs/ Staff Reporters,
Print and Electronic Media.
Visakhapatnam.

Dy.General Manager-Corporate Communication,
APEPDCL,Corporate Office,Visakhapatnam.

PNo: CCW/APEPDCL/Issued on Date:27-07-10